గుట్టలో లక్ష్మీనరసింహస్వామి తిరువీధి సేవ


స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 2 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారికి మంగళవారం సాయంత్రం తిరువీధి సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించారు. స్వామివారిని గరుడవాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి తిరు మాఢవీధుల్లో ఊరేగించారు. తెల్లవారు జామూనే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామి వారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారికి కల్యాణోత్సవ సేవ వైభవంగా సాగింది. స్వామివారి కల్యాణంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతి ష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు. విష్ణుపుష్కరిణి వద్ద ఉన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారిని సుమారు 9 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 35,29,018 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

మహనీయుల ఉత్సవాలకు రండి

- ఎమ్మెల్యే సామేలుకు దళిత సంఘాల నాయకుల ఆహ్వానం

ఎమ్మెల్యే సామేలును సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

మోత్కూరు, ఏప్రిల్ 2 : ఈ నెల 5న బాబూ జగ్జీవన్‌రామ్, 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రావాలని కోరుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని దళిత సంఘాల నాయకుడు చేడె చంద్రయ్య ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాదులో ఎమ్మెల్యే సామేలు నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందించారు.

మాదిగలకు ఎంపీ టికెట్లు ఇవ్వని కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతాం

- ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సోమన్న

వినాయకచౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 2: మాదిగలకు ఎంపీ టికెట్లు కేటాయించ కుండా చిన్నచూపు చూసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని, సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించేవరకు పోరాడుతామని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ అన్నారు. మంగళవారం పట్టణంలోని వినాయక చౌరస్తాలో నిరసన కార్యాక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించక పోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పూర్తిగ మాలల పార్టీగా మారిందన్నారు. మాదిగల జనాభా 75 శాతం ఉన్నప్పటికీ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకుండా అణిచివేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కడియం శ్రీహరి తమ రాజకీయ జీవితంలో ఒక్క మాదిగ బిడ్డను కూడా ఎదుగనీయలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణమాదిగ, నాయకులు నల్ల చంద్రస్వామిమాదిగ, మంద శంకర్‌మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ, బూడిద జాన్, కుసంగల కుమార్, బోడ సునీల్, బొజ్జ సైదులు, కొమర స్వామి, ఇరుగు శ్రీశైలం, కిశోర్, రాజశేఖర్, రమేశ్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

గుట్టలో గంజాయి కలకలం

యాదగిరిగుట్ట, ఏప్రిల్2: యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరాంనగర్‌లోని పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఖాలీ ప్రదేశంలో ఆదివారం రాత్రి నంబర్‌లేని ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు వదిలివెళ్లారు. స్థానికుల సమాచారంతో పోలీసులు వాహనం వద్దకు చేరుకొని తనిఖీ చేపట్టారు. వాహనంలో ఉన్న బ్యాగులో మూడు గంజాయి ప్యాకెట్లు లభించాయి. వాహనాన్ని, గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సదరు వాహనాన్ని వదిలివెళ్లిన వ్యక్తులు ఇండ్ల ఎదుట పార్కింగ్ చేసిన వాహనాల నుంచి పెట్రోల్‌ను తీసినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది.

పేకాడుతున్న ఐదుగురిపై కేసు

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 2 : మండలంలోని జలాల్‌పూర్ పోచంపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు గ్రామ శివారులో పేకాడుతుండగా ఎస్ఓటీ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. పేకాడుతున్న వారి వద్ద నుంచి రూ.10,900 నగదును స్వాధీనం చేసుకున్నామని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

సబ్ సెంటర్లకు ఏఎన్ఎంలు హాజరయ్యేలా చూడాలి

- వైద్యాధికారులకు ఆశ కార్యకర్తల వినతి


పీహెచ్‌సీ వైద్యాధికారి పావనికి వినతిపత్రం అందిస్తున్న ఆశవర్కర్లు

యాదగిరిగుట్ట, ఏప్రిల్2: ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు ఏఎన్ఎం విధిగా హాజరయ్యేలా చూడాలని కోరుతూ ఆశవర్కర్లు వైద్యాధికారులను కోరారు. సబ్ సెంటర్లకు ఏఎన్ఎంలు ప్రతి రోజు హాజరుకాక పోవడంతో రోగులతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. మంగళవారం యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశ కార్యకర్తలు నిరసన చేపట్టి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావనికి అందించారు. యాదగిరిగుట్ట పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 9 సబ్ సెంటర్లు ఉన్నాయన్నారు. వీటిలో 46 మంది ఆశ వర్కర్లు, 18 మంది ఏఎన్ఎంలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 16 మంది మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. సబ్ సెంటర్లకు ఏఎన్ఎంలు ప్రతి రోజు రాక పోవడంతో రోగులకు ఇవ్వాల్సిన మందులపై ఆశ వర్కర్లకు అవగాహన లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి రోజు ఏఎన్ఎంలు సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో యువత సహకారం

- ఆత్మకూర్(ఎం) మండలంలో 400 మంది వలంటీర్ల నియామకం
- రాత్రి పూట గ్రామాల్లో గస్తీ తిరుగుతున్న యువకులు

కొరటికల్ గ్రామంలో రాత్రిపూట గస్తీ తిరుగుతున్న యువకులు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 2 : నేరాల నియంత్రణకు మండల పోలీసులు యువకుల సహకారాన్ని తీసుకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్ఐ నాగరాజుతో పాటు పోలీసులు యువకులకు అవగాహన కల్పించి రాత్రి వేళల్లో గస్తీ తిరిగే విధంగా వలంటీర్లను నియమించారు. చాలా గ్రామాల్లో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వలంటీర్లుగా పేర్లు నమోదు చేయించుకున్నారు. ఇలా మండలంలో 400 మంది వలంటీర్లను నియమించారు. వలంటీర్లు ప్రతి రోజు అర్ధరాత్రి దాటే వరకు గ్రామాల్లోని ప్రధాన విధుల్లో గస్తీ తిరుగుతూ దొంగలు, సంఘ విద్రోహ శక్తుల నుంచి తమ గ్రామాన్ని కాపాడుకుంటున్నారు.

యువకులు ముందుకు రావడం అభినందనీయం

నేరాల నియంత్రణ కోసం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వలంటరీ వ్యవస్థలో చేరేందుకు యువకులు ముందుకు వచ్చి పేర్లు నమోదు చేయించుకోవడం అభినందనీయం. వలంటీర్లు అర్ధరాత్రి దాటేవరకు గస్తీ తిరుగుతూ గ్రామాలకు రక్షణగా నిలుస్తూ సేవలు అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో వలంటీర్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు నేరాలను అరికట్టేవిధంగా అవగాహన కల్పిస్తాం.

–నాగరాజు, ఎస్ఐ


బాధితుడికి ఎల్ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఎల్ ఓసీ అందజేత

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 2 : మండలంలోని ఇందిరాల గ్రామానికి చెందిన రమావత్ రవినాయక్ దివ్యాంగుడు. అతడికి కృత్రిమ అవయవాన్ని అమర్చేందుకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల ఎల్ఓసీని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మంగళవారం అందించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి మండల వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బంటు గణేశ్, వార్డు సభ్యుడు గంగాదేవి కొండల్, నాయకులు పాల్గొన్నారు.

బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

ఘనంగా బోనాలు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 2 : మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి, సురమాంబ వనదేవతలకు సోమవారం రాత్రి గౌడసంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా బోనాలతో ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు చందర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, దశరథగౌడ్, వెంకన్న, శ్రీను, స్వామి పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న తడక రమేశ్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2 : పట్టణ కేంద్రంలో పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిసింది. ప్రథమ బహుమతి చందు సూపర్-11, ఘటోత్కచ్, ద్వితీయ బహుమతి జలాల్పూర్ జట్టు గెలుచుకున్నాయి. పద్మశాలీ సంఘం జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు తడక రమేశ్ విజేతలకు నగదుతో పాటు షీల్డ్‌ను అందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భోగ భానుమతీ విష్ణు, పద్మశాలి యువజన సంఘం గౌరవ సలహాదారుడు వనం వెంకటేశం, గౌరవాధ్యక్షుడు సురపల్లి రాము, యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగంధర్, ప్రధాన కార్యదర్శి ఆడపు అరవింద్, ప్రతినిధులు పాలాది యాదగిరి, మంగళపల్లి రాజారమేశ్, అంకం పాండు, రుద్ర చందు, తాటిపాముల ధర్మేందర్, సురపల్లి జగదీశ్, మదినాల మహేశ్, ఏలే శివశంకర్ పాల్గొన్నారు.

5న సీపీఎం నియోజకవర్గ స్థాయి సమావేశం

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 2 : ఈ నెల 5న భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో సీపీఎం భువనగిరి పార్లమెంట్ యోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నదన్నారు. రాజ్యాంగ విలువలు, పౌర హక్కులను కాలరాయాలని చూస్తున్నదని, లౌకిక వాదానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని తెచ్చేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, నెలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కలుకూరు భిక్షపతి పాల్గొన్నారు.

రూ.5 లక్షల నగదు పట్టివేత

వలిగొండ, ఏప్రిల్ 2 : మండలంలోని నాగారం గ్రామ పరిధిలోని కమ్మగూడెం వద్ద మంగళవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేపట్టారు. బైక్‌పై వస్తున్న రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన గర్దాసు శివకుమార్‌ను తనిఖీ చేయగా అతని వద్ద రూ.5,04,569 నగదు లభించింది. నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

బీజేపీ రాజాపేట మండల కార్యవర్గం ఎన్నిక

రాజాపేట, ఏప్రిల్ 2 : బీజేపీ మండల కమిటీని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాచపల్లి రాజు, ఉపాధ్యక్షులుగా శీలం పాపిరెడ్డి, మాయకోటి రాజు, మహేశ్వరం గణేశ్, శ్రీశైలం, నర్సింహులు, ప్రధాన కార్యదర్శులుగా గవ్వల సిద్దేశ్వర్, నర్సింగరావు, గుజ్జ రాంచందర్, సహాయ కార్యదర్శులుగా బోనాల కరుణాకర్, రంగ నరేశ్, శంకర్, ప్రసాద్, కిష్టయ్య, మల్లేశం, శ్రీశైలం ఎన్నికైనట్లు ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీనునాయక్ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలి : సీపీఎం

రామన్నపేట, ఏప్రిల్ 2 : రానున్నపార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్నారు. సమావేశంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, నాగాటి ఉపేందర్, గాదె నరేందర్, విజయభాస్కర్, పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌ను అభినందిస్తున్న సీపీ తరుణ్‌జోషి

క్రీడల్లో రాణిస్తున్న పోలీసులకు అభినందనలు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 2 : పోలీసులు క్రీడల్లో రాణించి మరిన్ని పథకాలు సాధించాలని రాచకొండ కమిషనరేట్ సీపీ తరుణ్‌జోషి అన్నారు. అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్‌కుమార్‌ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అభినందించారు. అనిల్‌కుమార్ ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు థాయ్‌ల్యాండ్‌లో జరిగిన 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఒక బంగారు, మూడు కాంస్య పతకాలు సాధించినట్లు సీపీ తెలిపారు. భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, ఏఆర్ అడిషనల్ డీసీపీ బి. వినోద్‌కుమార్, ఏఆర్ ఏసీపీ సీహెచ్. మహేశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- ఏడీఏ వెంకటేశ్వర్లు

ఆలేరు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ వెంకటేశ్వర్‌రావు

మోత్కూరు, ఏప్రిల్ 2 : రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలని వ్యవసాయ శాఖ ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండలంలోని పాలడుగులో మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏఓ స్వప్న, ఏఈఓ సైదులు, సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు, ఉపాధ్యక్షుడు యాస మాధవి, డైరెక్టర్లు మత్స్యగిరి, యాదగిరి, సీఈఓ నర్సింహాచారి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏడీఏ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకొని మద్దతుధర పొందాలన్నారు. మార్కెట్ కార్యదర్శి పద్మజ, ఏఓ దీప్తి పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాల ఆవిష్కరణ

మునుగోడు, ఏప్రిల్ 2 : జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన భారత రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలను మంగళశారం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్రకు పెద్దఎత్తున తరలివచ్చి యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనతంరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ మండలాధ్యక్షుడు చలిచీమల యాదయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి బెల్లపుల బాలశివరాజు, ప్రధాన కార్యదర్శి బేరి రవీందర్, కార్యదర్శి కూకట్ల మల్లేశ్, యాదగిరి, సైదులు, శ్రీశైలం, రామచంద్రం, లింగస్వామి, హుస్సేన్, రాజీవ్ పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణగౌడ్



లక్ష్మీనారాయణగౌడ్‌కు నియామకపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 2 : తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అతికం లక్ష్మీ నారాయణగౌడ్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్న అనంతరం నియామకపత్రం అందించారు. అనంతరం భువనగిరి ఖిల్లా సమీపంలోని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పిడి సైదులుగౌడ్, నాయకులు కాసుల సత్యనారాయణ, అబ్బగాని వెంకట్, నీల ఓంప్రకాశ్, మాద శంకర్, ఆగమయ్య, కొండూరు వెంకటయ్య, ఎరుకల మల్లేశం, ఓరుగంటి రమేశ్, నల్లమాస సత్యనారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా పాపన్న వర్ధంతి
- పెద్ద ఎత్తున పాల్గొన్న గౌడ సంఘాల నాయకులు

చౌటుప్పల్‌లో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

చౌటుప్పల్, ఏప్రిల్ 2 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చెనగోని అంజయ్యగౌడ్, బత్తుల శ్రీశైలం, పబ్బు రాజు గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, సుర్వి నర్సింహగౌడ్, చింతకింది అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

- మోత్కూరు : గౌడ సంఘం మండలాధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ మోత్కూరు పట్టణంలోని సర్వాయి పాపన్నవిగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల ప్రతినిధులు తండ సత్తయ్య, బాలరాజ్‌గౌడ్, గనగాని కృష్ణ, బీసు సత్తయ్య, యాదగిరి, యాదయ్య, యాదగిరి, యాదయ్య పాల్గొన్నారు.
- బీబీనగర్ : సర్వాయి పాపన్న సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పంజాల జైహింద్‌గౌడ్, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలకృష్ణ, వెంకటేశ్, సత్తయ్య, ఆగమయ్య, లింగెయ్య, బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.
- వలిగొండ : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పబ్బు ఉపేందర్‌బోస్, కొండూరి వెంకటేశం, బందారపు లింగస్వామి, స్వామి, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, భిక్షపతి, దంతూరి దుర్గయ్య, మల్లయ్య, కాటం గణేశ్, గోద అచ్చయ్య పాల్గొన్నారు.
- ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాకలో గౌడ ఐక్య సాధనసమితి అధ్యక్షుడు సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బైరి రమేశ్‌గౌడ్, బైరి పాపరాజు, నాయకులు గాదె సోమిరెడ్డి, మాసాపేట రాజు, పాండు, మిట్టపల్లి వీరస్వామి పాల్గొన్నారు.
- రాజాపేట : మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న ఫ్లెక్సీకి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాండవుల లక్ష్మణ్‌గౌడ్, బత్తిని సత్యనారాయణగౌడ్, ఊట్కూరి అశోక్‌గౌడ్, భీమగాని గోపాల్‌గౌడ్, మహేందర్‌గౌడ్, యాదగిరిగౌడ్, ఉప్పలయ్యగౌడ్, అంజయ్యగౌడ్, నరేశ్‌గౌడ్, తిరుమలేశ్, జూకంటి ప్రవీణ్ పాల్గొన్నారు.
- ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సయ్యగౌడ్, చందర్‌గౌడ్, సత్యనారాయణ, దశరథ, వెంకటేశ్వర్లు, శేఖర్, నాతిరాజు, శంకర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.
- తుర్కపల్లి : కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, నాయకులు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, నర్సింహులు, కిష్టయ్య, నారాయణగౌడ్, పాపరాజు, నర్సింహులు పాల్గొన్నారు.
- బొమ్మలరామారం : మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు కుర్మిండ్ల ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. క్యాక్రమంలో సంఘం నాయకులు పొలగాని వెంకటేశ్‌గౌడ్, రాంపల్లి మహేశ్‌గౌడ్, కట్ట శ్రీకాంత్‌గౌడ్, బండి మహేశ్‌గౌడ్, తిరుమల కృష్ణగౌడ్, ఆనంద్ గౌడ్, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.